## ప్రజలందరికి వినాయక ఆశీస్సులు మెండుగా ఉండాలి : ఎమ్మెల్యే



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త

వినాయకస్వామి ఆశీస్సులు రైల్వేకోడూరు ప్రజలకు ఎల్లప్పుడూ ఆశీస్సులు ఉండాలని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని పలు వినాయకుని విగ్రహాల వద్ద ఆయనతో పాటు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయా విగ్రహాల నిర్వహకులు రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలను ఘనంగా సన్మానించారు. అనంతరం పాల్గొన్నవీరికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార ్యక్రమంలో స్టేట్ ఔట్‌సోర్సింగ్ డైరెక్టర్ గునిశెట్టి ప్రశాంతి రమేష్, భుజంగేశ్వర దేవాలయం ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, పోకల యోగానంద్, రమేష్, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, రామక్రిష్ణ, సుబ్రమణ్యంరాజు, వైసిపికి చెందిన కొప్పల శంకరయ్య, వైఎస్ కరిముల్లా, రవూఫ్, రమణారెడ్డి, రాజారెడ్డి, శివారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 02 సెప్టెంబర్ 2022


## భర్త చేతిలో భార్య హత్య - వివాహేతర సంబంధం కారణం



మృతి చెందిన శాంతమ్మ

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతార్త:

వివాహేతర సంబంధం తెచ్చిన అనర్థం భర్త చేతిలో భార్య దారుణహత్యకు గురైంది. ఈ సంఘటన పట్టణంలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు నక్కలదిన్నె తాండాకు చెందిన మునిరెడ్డినాయక్ భవన నిర్మాణ కార్మికునిగా పనిచేసేవాడు. అతని భార్య శాంతమ్మ(30) ట్రాక్టర్‌తో మట్టితోలే పనికి వెలుతుంది. ఈ నేపథ్యంలో వినాయకచవితి పండగరోజు ఇదే ప్రాంతంలో వివాహం జరుగుతోంది. ఈ వివాహానికి మునిరెడ్డినాయక్ వెళ్ళాడు. రాత్రి తిరిగి ఇంటికి వచ్చేసరికి శాంతమ్మ ఇదే ప్రాంతానికి చెందిన చోటు అనే వ్యక్తితో కలసి ఉండగా మునిరెడ్డినాయక్ గొడవ పడ్డాడు. ఈ గొడవలో శాంతమ్మ తలపై భర్త సుత్తితో కొట్టడంతో అక్కడిక్కడే దుర్మరణం చెందింది. శాంతమ్మ కిందపడగానే పక్కనే ఉన్న చోటు పరారయ్యాడు. శాంతమ్మ భర్త మృతదేహం వద్దే ఉండిపోయాడు. హత్య జరిగిన విషయం తెలుసుకొన్న వన్‌టౌన్ సిఐ ఈదూర్‌బాషా సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మునిరెడ్డినాయక్‌ను అదుపులోకి తీసుకొని విచారణచేస్తున్నారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు పిల్లలు కలరు. తల్లి హత్యకు గురికావడం, తండ్రిని పోలీసులు పుట్టకుపోవడంతో దిక్కుతోచని పిల్లలు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు.

## రాష్ట్రానికే స్ఫూర్తిదాయకం

# వేల్పుల సచివాలయం కాంప్లెక్స్

### భవన సముదాయానికి ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

### జాతిపిత, మహానేత విగ్రహాల ఆవిష్కరణ






పులివెందుల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :

వేల్పుల గ్రామంలో ఆధునాథన హంగులతో రూపుదిద్దుకున్న గ్రామ సచివాలయ భవన సముదాయం రాష్ట్రానికే స్ఫూర్తిదాయకంగా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశంశించారు. సుమారు రూ.3.22 కోట్లు పైగా వెచ్చించి పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, ఎన్. ఆర్.ఈ. జి.ఎస్. మొదలైన ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్మించిన వేల్పుల గ్రామ సచివాలయ భవనాల సముదాయాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కడప-పులివెందుల ప్రధాన మార్గం పక్కనే.. ఒక ఎకరా సువిశాలమైన స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణంతో జిల్లాకే కాకుండా రాష్ట్రానికే ఆదర్శనీయంగా సచివాలయ భవన సముదాయాన్ని అత్యంత అధునాతన హంగులతో తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. ఆధునాథన సౌకర్యాలు, వసతులతో రూపుదిద్దుకున్న వేల్పుల సచివాలయ భవన సముదాయం చూపరులను మరింత ఆకట్టుకుంటోందని.. ఈ విషయంలో స్థానిక నాయకులు, జిల్లా యంత్రాంగం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ ఈ భవనాల నిర్మాణంలో ప్రస్ఫుటంగా కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో ముందుగా.. సచివాలయ ఆవరణలో మొత్తం రూ.3.22 కోట్ల వ్యయంతో నిర్మించిన వేర్వేరు భవనాలకు సంబంధించిన శిలాఫలకాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అందులో.. రూ.40 లక్షలతో నిర్మితమైన గ్రామ సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మితమైన రైతు భరోసా కేంద్రం, రూ.16 లక్షలతో నిర్మితమైన డిజిటల్ లైబ్రరీ, రూ.19.50 లక్షలతో నిర్మితమైన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రూ.40 లక్షలతో నిర్మితమైన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం, రూ.17 లక్షలతో నిర్మితమైన పోస్ట్ ఆఫీస్, రూ.8 లక్షలతో నిర్మితమైన బస్ షెల్టర్, రూ.13 లక్షలతో నిర్మితమైన సీసీ పవర్స్, రూ.13 లక్షలతో నిర్మించిన వెయిటింగ్ హాలు, ఓపెన్ స్టేజి, రూ.16.50 లక్షలతో నిర్మితమైన ఓవర్ హెడ్ ట్యాంకు, రూ.3 లక్షల వ్యయంలో నిర్మించిన కమ్యూనిటీ టాయిలెట్స్ భవనాలకు, తదితరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. ప్రారంభించారు. కార్యాలయ భవనాలతో పాటు.. సచివాలయ ఆవరణలోనే అత్యంత నాణ్యతతో జీవకళ ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ, మహానేత, దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించి నివాళులర్పించారు.అనంతరం ఒక్కొక్క కార్యాలయ భవనంలో ఫర్నీచర్ అమరికలు, సదుపాయాలను భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఒక్కో ఛాంబర్ వద్ద సంబందిత సిబ్బందితో ఫోటోలు దిగారు. అంతేకాకుండా.. స్థానిక నాయకులు, ప్రజలను ఒక్కొక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. రోడ్డు మార్గం ద్వారా.. ఇడుపులపాయ ఎస్టేట్ కు రాత్రి 7 గంటలకు బయలుదేరి, 7.40 గంటలకు ఇడుపులపాయ గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వెంట.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి, వేముల జెడ్పిటిసీ బయపురెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ ఉషారాణి, సర్పంచ్ నిర్మల, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## పల్లెల్లో సంపూర్ణ పారిశుద్ధ్యమే లక్ష్యంగా పని చేయండి

### రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోన శశిధర్





రాయచోటి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

జగనన్న స్వచ్ఛ సంకల్పం పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్ అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో జగనన్న స్వచ్ఛ సంకల్పం, గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్ లు, డిజిటల్ లైబ్రరీలు, తదితర బిల్డింగ్‌ల పురోగతి, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ గిరీష పిఎస్, పంచాయతీరాజ్ ఎస్ఈ సురేష్ కుమార్, డ్వామా పిడి మద్దిలేటి, డిపిఓ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ పివి ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం గ్రామపంచాయతీల్లో అమలు, పారిశుద్ధ్యం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపడుతున్న గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్లు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్, ఏఎంసియు భవనాలు, డిజిటల్ లైబ్రరీలు, సిమెంట్ ఇండెంట్, సిమెంట్ సప్లై, తదితర అంశాలపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యంగా పని చేయాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టడంతో పాటు ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలను వేరుచేస్తూ గ్రామాలను ఆదర్శవంతంగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వారం ప్రగతిని ఆయా శాఖల అధికారులు కనబరచేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీలు, బిఎంసియు భవన నిర్మాణాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. వచ్చే వారం నాటికి గ్రౌండ్ కానీ భవనాలు ఏమి ఉండకూడదన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినింగ్స్ భవనాలను అధిక ప్రాధాన్యం తెచ్చి త్వరగా పూర్తి చేయాలన్నారు. సిమెంట్ ఇండెంట్ వెంటనే అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీలు, బిఎంసియు భవన నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గ్రామ సచివాలయాలు 414 భవనాలు మంజూరు కాగా 203 పూర్తి అయ్యాయని, రైతు భరోసా కేంద్రాలు 395 భవనాలు మంజూరు కాగా 165 పూర్తి చేశారని, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్స్ 302 భవనాలు మంజూరు కాక 93 పూర్తి చేశారని, మిగిలినవన్నీ కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ 180 మంజూరు కాగా ఇంకా ప్రారంభం కానివి 61 ఉన్నాయన్నారు. ప్రారంభం కానీ భవనాల మీద దృష్టి పెట్టి వెంటనే ప్రారంభించాలన్నారు. గ్రామాలలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం అములను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యం

### రీ సర్వే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకూడదు

### సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్






రాయచోటి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

భూ సమస్యలు పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని ఈ దిశగా అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి గడువులోపల రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సీసీఎల్‌ఏ స్పెషల్ సీఎస్ జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి.. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో సీసీఎల్‌ఏ స్పెషల్ సీఎస్ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అన్నమయ్య జిల్లాలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌ఓ సత్యనారాయణ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. అధికారులందరూ సమన్వయంతో రీ సర్వే కార్యక్రమం మరింత వేగవంతం చేయాలన్నారు. ఎక్కువగా భూమి హద్దుల సమస్యలు వస్తుంటాయని రీ సర్వే ద్వారా హద్దులు పక్కాగా నిర్ధారించవచ్చన్నారు. లక్ష్యం మేరకు గ్రౌండ్ ట్రూతింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించు కోవాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూ సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. భూ రికార్డుల స్వ చ్ఛీకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అప్ డేట్ చేసిన రికార్డులను అనుసరించి భూ సర్వే పనులను చేపట్టాలన్నారు. భూ రికార్డుల సవరణ, 22 ఏ, మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులపై వి.ఆర్.ఓ.లు, తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో విచారణలు జరిపి పరిశీలించాలన్నారు. రెవెన్యూ కార్యక్రమాల అములు తీరుపై కలెక్టర్లు రెవిన్యూ సిబ్బందితో తరచూ సమీక్షించాలన్నారు. గ్రౌండ్ వ్యాలీడేషన్, 13 నోటిఫికేషన్, ఓఆర్ఐ ప్రక్రియను నిర్ణీత సమయంలోపు పూర్తిచేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రీసర్వేకు సంబంధించి పలు సలహాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లు, రీ సర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గడువు లోపల పూర్తి చేయాలన్నారు. భూముల సర్వే నిమిత్తం అవసరమైన చోట పక్క గ్రామాల నుండి విలేజ్ సర్వేయర్లను తీసుకుని గ్రౌండ్ ట్రూ పింగ్ టీమ్ లను పెంచుకొని జిల్లాలో రీ సర్వే పనులు ప్రణాళి కా బద్దంగా చేపట్టాలన్నారు. సమగ్ర సర్వే కారణంగా అన్ని భూ వివాదాలు పరిష్కారం అవుతాయని, దశాబ్దాల తరబడి నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సర్వేను పూర్తిచేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు.

## రాజంపేటలో భారీ వర్షం

### జలయమయమైన వీధులు - డ్రైనేజి వ్యవస్థ చక్కదిద్దేప్పుడో?





వర్షంతో ప్రధాన రహదారిలో పొంగిపొర్లుతున్న నీరు, గడిడవీధి నుంచి పోస్టాఫీసు పైకి భారీగా ప్రవహిస్తున్న డ్రైనేజి, వర్షపునీరు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో గురువారం మధ్యాహ్నం ఓ మోస్తారు వర్షం కురిసింది. ఈ వర్షానికే రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో పలు ఇళ్లమీదుగా నీరు ప్రవహించింది. పలు వీధుల్లో వర్షపునీటితో పాటు డ్రైనేజి కాలువలు పొంగిపొర్లడంతో రోడ్లపై బురద చేరి ముక్కు మూసుకొనేలా చేసింది. గ్రేడ్-2 మున్సిపాలిటిగా ప్రమోషన్ లభించినా డ్రైనేజి విషయంలో మాత్రం ఇంకా మెరుగుపడలేదు. కొత్తపాలకవర్గం డ్రైనేజి వ్యవస్థ రూపరేఖలు మార్చేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా గడ్డివీధి, ముకుందారగడ్డ, బాలాజి నగర్, ఈడిగపాళెం, పోస్టాఫీసు ప్రాంతం, నూనెవారిపల్లె రోడ్డులో వినాయకుని గుడివద్ద, ఇలా పలుచోట్ల డ్రైనేజి కాలువలు పొంగి ప్రవహించి రోడ్లపై కాలు పెట్టాలంటేనే అసహ్యం అనిపించేలా కనిపిస్తున్నాయి. వర్షం వచ్చిన ప్రతిసారి ప్రజలకు ఈ బాధలు తప్పడంలేదు.

## సంబేపల్లె హై స్కూల్ స్వచ్ఛ విద్యాలయ రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఎంపిక



సంబేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2021-2022 విద్య సంవత్సరానికిగాను స్వచ్ఛ విద్యాలయ రాష్ట్రస్థాయి పురస్కారానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్ నుండి గురువారం పాఠశాలకు ఆదేశాలు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు, పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్లు, విద్యార్థుల చేతుల పరిశుభ్రత, కోవిడ్-19 సమయంలో తీసుకున్న జాగ్రత్తలు తదితర అంశాలలో ఉన్నత ప్రమాణాలు తమ పాఠశాలలో పాటించడం వలన రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఎంపికైందన్నారు. రాష్ట్రస్థాయి పురస్కారాన్ని సెప్టెంబర్ 5వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పురస్కారాలకు 182 పాఠశాలలు పోటీపడగా వాటిలో 26 పాఠశాలలు స్వచ్ఛ విద్యాలయ పురస్కారాల కు ఎంపికైనట్లు తెలిపారు.ఉమ్మడి కడప జిల్లా నుంచి రెండు పాఠశాలలు ఎంపిక అవ్వగా అవి రెండు అన్నమయ్య జిల్లాలోనే ఉన్నట్లు తెలిపారు అందులోనూ రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలోనే ఆ రెండు పాఠశాలలు ఉండడం గర్వంగా ఉందన్నారు. వాటిలో రాయచోటి పట్టణంలోని బేతల్ కాలనీ నందు గల ప్రాథమిక పాఠశాల ఒకటి కాగా రెండవది, సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారు.

## వృషభాచలేశ్వరుడికి వెండి కిరీటం వితరణ



వేంపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :

పాపఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మి వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం ఎద్దుల కొండ్రాయుడుకి 2కజీల 910గ్రాముల వెండి కిరీటం, కర్ణపత్రాలు వితరణగా అందించారు. లక్కిరెడ్డిపల్లెకు చెందిన భక్తుడు సగళా కొండయ్య ధర్మపత్ని నాగమణి జ్ఞాపకార్థం వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు ఉమామహేశ్వరి, కుమారుడు సంపత్‌కుమార్, కోడలు ప్రవలికతో కలిసి వెండి కిరీటాన్ని ఆలయ ఈవో శ్రీనివాసులు, ఛైర్మన్ కురాకుల వెంకటేష్, ఆలయ ప్రధాన అర్చకుడు హరిప్రవీణ్‌లకు అందించారు. ఈ సందర్భంగా దాత కుటుంబీకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, సర్పంచి రాచనేని శ్రీనివాసులు మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గండి వీరాంజనేయస్వామి దేవస్థాన ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో జిల్లా పోలీసుశాఖకు అరుదైన గౌరవం

- గతేడాది బాదితుడిని బురిడీ కొట్టించి రూ.2.80లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు
- ఛాలెంజ్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్
- కేస్ స్టడీగా ఎంపిక చేసిన జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో వివరించేందుకు ఎస్పీకి ఆహ్వానం
- ఎస్పీ ఆదేశాల మేరకు వర్క్‌షాప్‌లో ప్రసంగించిన జ్ఞాపిక అందుకున్న ఏఎస్పీ తుషార్ డూడి



మీడియా సమావేశంలో సైబర్ నేరగాడి అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ (ఫైల్‌ఫొటో)

కడప క్రైం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

జిల్లా పోలీసు శాఖకు జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం లభించింది. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సైబర్ నేరాలను చేధించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత ఏడాది నవంబరులో ఉమ్మడి జిల్లాలోని వీరబల్లిలో నమోదైన సైబర్ కేసును చేధించి బాధితుడు కోల్పోయిన రూ.2.80లక్షల మొత్తాన్ని అంతర్ రాష్ట్ర సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసి అతని నుంచి రికవరీ చేసిన కేసులో జాతీయ స్థాయిలో జిల్లా పోలీసు శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ నేతృత్వంలో ఈ కేసు చేధనలో పోలీసు అధికారులు, సిబ్బంది చేసిన కృషిని ఎన్‌సీఆర్‌బీ (నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో) అభినందించింది. ఆగస్టు 31న న్యూ ఢిల్లీలో కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఎన్‌సీఆర్‌బీ వర్క్‌షాప్‌లో ఏపీ నుంచి వైఎస్ఆర్ జిల్లాకు చెందిన సైబర్ కేసును కేస్ స్టడీగా ఎంపిక చేసిన జిల్లా ఎస్పీ అన్బురాజన్‌ను ప్రసంగించేందుకు ప్రత్యేకంగా ఆహ్వానించింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి వర్క్‌షాప్‌నకు హాజరై కేసు చేదనలో ఎదుర్కొన్న అనుభవాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిందితుడిని అరెస్టు చేసిన విధానంపై నిర్వాహకులు తుషార్ డూడికి జ్ఞాపిక అందజేశారు. జిల్లా పోలీసుశాఖ ఔనత్యాన్ని చాటేలా అప్పట్లో కేసు చేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## ఘనంగా వినాయకచవితి పండగ

### వాడవాడ వెలసిన వినాయక విగ్రహాలు - పూజల్లో పాల్గొన్న ప్రముఖులు





వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, విగ్రహాలను పర్యవేక్షిస్తున్న డిఎస్‌పి

మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

వినాయకచవితి పండగను బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వాడవాడ వినాయక విగ్రహాలను భారీగా ఏర్పాటు చేసి వైభవంగా పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ తట్టిశారద, మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషా, దేశాయ్ తిప్పారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, టిడిపి, బిజెపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, జనసేన పార్టీలకు చెందిన నాయకులు వినాచక చవితి పూజల్లో పాల్గొన్నారు. కమ్మవీధిలో జనసేన నాయకులు రాందాస్‌చౌదరి, మిట్స్ కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాల్లో వినాయక చవితి పూజలు నిర్వహించారు. పలు వార్డుల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించి భజనలు చేశారు. శుక్రవారం, ఆదివారాల్లో వినాయక విగ్రహాలను భారీగా ఊరేగింపుతో నిమజ్జనం చేయనున్నారు. కరోనా కారణంగా మూడేళ్ళ తరువాత వినాయక చవితి పండగను ప్రజలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇళ్ళల్లోనే పలువురు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. పట్టణంతోపాటు రూరల్ మండలంలో కూడా వినాయక చవితిపండగను ఘనంగా జరిపారు. వినాయక చవితి పండగ సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా డిఎస్‌పి రవిమనోహరాచారి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### డాక్టర్ బాలకొండ్రాయుడు



మైదుకూరు, సెప్టెంబర్ 1

ప్రభాతవార్త :

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తోందని ఖాజీపేట మండల వైద్యాధికారి డాక్టర్ జి. బాలకొండ్రాయుడు పేర్కొన్నారు. ఖాజీపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో " బేటి బచావో, బేటి పడావో " లింగ వివక్షత " పై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆరోగ్య దినం (స్కూల్ హెల్త్ డే) సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ సుజాత అధ్యక్షతన గురువారం డాక్టర్ బాలకొండ్రాయుడు కిశోర బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. మహిళలు, విద్యార్థినీలు వేధింపులకు గురైతే వెంటనే 100, సఖి ఉమేన్ హెల్ప్లైన్ 181, నంబర్స్ కు ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చు అని ఆయన బాలికలకు తెలియజేశారు. అనంతరం మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి. నాగభూషణం మాట్లాడుతూ బాలికలకు హిమోగ్లోబిన్ మీటర్ ద్వారా రక్త శాతం పరీక్షలు చేశారని, 7 గ్రాములకన్న తక్కువగా ఉన్నవారికి రక్తం ఎక్కించడం,7 గ్రాముల నుండి 11 గ్రాములు ఉన్నవారికి ఐరన్ మాత్రలు, ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని అలాగే హ్యాండ్ వాష్ చేసుకోవాలని వారు బాలికలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి. నాగభూషణం, సిహెచ్ఓ వెంకటసుబ్బమ్మ, ఆశ నోడల్ ఆఫీసర్ ఇ.అరుణకుమారి సూపర్ వైజర్స్ సునీల్ కుమార్, బి. కృష్ణ ప్రియ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉమామహేశ్వరీ, ఏఎన్ యం శివనాగమణి, ఆశా కార్యకర్తలు దేవి, వరలక్ష్మి, విజయకుమారి,సరోజ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి



మైదుకూరు, సెప్టెంబర్ 1

ప్రభాతవార్త :

ఎస్టీయుఎపి రాష్ట్రశాఖ పిలుపుమేరకు స్థానిక ఎంఇవో కార్యాలయ, మైదుకూరు నందు ఎస్టీయు నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు పరచి ముఖ్యమంత్రి ఇచ్చిన సిపిఎస్ రద్దు హామిని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్టీయు ఉపాధ్యక్షులు వై.వి.వెంకటసుబ్బయ్య, అదనపు ఉపాధ్యక్షులు జి. చంద్రశేఖర్, మైదుకూరు రిజియన్ కన్వీనర్ బి.కె. సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్. రమణయ్య, ఆర్థిక కార్యదర్శి ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు, ఎస్.ఎస్. క్రిష్ణయ్య, మీర్ సాబ్, నారాయణ ప్రసాద్, పి. జనార్ధన్, కె.వి.ఎం. రాజు, యు. రవీంద్రారెడ్డి, వై. అంకన్న, ఎస్. తాజుద్దీన్, డి. దేవానందం పాల్గొన్నారు.

## 15 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి మాట నిలుపుకున్న రాచమల్లు



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 1

ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పట్టణం స్థానిక ఈశ్వర్ రెడ్డి నగర్ కు చెందిన సోములవారిపల్లె పంచాయితీ బిల్ కలెక్టర్ గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన రమణయ్యా యాదవ్ కుటుంబ సభ్యులకు 15 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించి వారికి అండగా నిలిచి నాడు ఇచ్చిన మాట నిలుపుకున్నారు. వివరాల్లోకి వెళితే గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో సోమవారం పల్లె పంచాయతీ బిల్ కలెక్టర్ రమణయ్య యాదవ్ మృతి చెందిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా మృతి చెందిన రమణయ్య యాదవ్ ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే రాచమల్ల శుభప్రసాద్రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు ఇచ్చారు. కుటుంబ సభ్యుల వివ రాలను అడిగి తెలుసుకుని ముగ్గురు ఆడపిల్లల సంరక్షణ తన బాధ్యతగా స్వీకరి స్తారని ఆనాడు కుటుంబ సభ్యులకు మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మె ల్యే రాచమల్లు 10 లక్షలు ఆయన స్ఫూర్తిగా ప్రధాన అనుచరుడు ఎంపీపీ శేఖర్ యాదవ్ 5 లక్షలు బాధిత కుటుంబానికి వైసిపి మహిళ నేతల చేతుల మీదుగా గురువారం ఆర్థిక సాయం అందజేశారు. ఇంటి యజమాని మరణించి నిస్సహా యులతో ఉన్న కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దాతృత్వాన్ని ప్రజల కొలియాడుతున్నారు ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మార్కెట్ యార్డ్ చైర్మన్ యలంతులసమ్మ జింకా విజయలక్ష్మి మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న యువకుడికి రక్తదానం చేసిన పాత్రికేయుడు



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

పొద్దుటూరు పట్టణం కె.వి.ఆర్ హాస్పిటల్ నందు ఒక యువకుడు ఓ పాజిటివ్ రక్తము అవసరమని తెలుసుకొని తక్షణమే స్పందించిన పాత్రికేయుడు వెంకట గంగాధర్ గురువారం రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. డొక్కా సీతమ్మ అన్నదాన, రక్తదాన సేవా సంస్థ పర్యవేక్షకుడు గంజి సురేష్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న యువకుని కుటుంబ సభ్యులు సంప్రదించగా ఈ విషయాన్ని తెలుసుకున్న రాత్రికేయులు వెంకట గంగాధర్ వెంటనే స్పందించి ఆపదలో ఉన్న యువకుడికి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ తరపున పాత్రికేయుడు వెంకట గంగాధర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తోటి పాత్రికేయులు గంగాధర్ మానవత్వాన్ని అభినందించారు.

## మృతుని కుటుంబీకులకు ఎంపీ పరామర్శ



నాగిరెడ్డి కుటుంబీకులను పరామర్శిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :

తొండూరు మండలంలోని కృష్ణంగారిపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకుడు నాగిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో గురువారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మృతుని ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేల రవీంద్రనాథరెడ్డి, సైదాపురం సురేష్, కృష్ణంగారిపల్లె గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



చెక్కులు చూపుతున్న మహిళలు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :

ప్రభుత్వం అందించిన రుణాల ను మహిళలు సద్వినియోగం చేసు కుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పాడా ఓఎస్డీ అనీల్ కుమార్‌రెడ్డి అన్నారు. పులివెందుల మున్సిపల్ కార్యాల యంలో గురువారం మెప్మా ఆధ్వర్యంలో స్త్రీనిధి ద్వారా 12 సంఘాల నుండి 24మంది సభ్యులకు రూ.48లక్షల రుణాలను చెక్కుల ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వయం సహాయ సంఘ సభ్యులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి, రెండో వైస్‌ఛైర్మన్ హాఫీజుల్లా, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల దాహార్తికి ఆ ఒక్కడి శ్రమ



తంబళ్లపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త

అదో దట్టమైన అటవీ ప్రాంతం. రోజు వందలాదిగా మూగ జీవాలు మేతకు తరలి వస్తాయి. మధ్యాహ్నం దాహార్తి కోసం సుమారు రెండు కి.మీ దూరం తరలి రావాల్సి ఉంది. అయితే ఈ సమస్యను గుర్తించిన ఓ మేకల కాపరి నిస్వార్థంగా తానొక్కడే అడవిలో ఓ బండపై చిన్నపాటి చెక్ డ్యాం నిర్మించి మూగజీవాల పాలిట ఆపద్బాంధవుడులా నిలిచాడు. కోసువారిపల్లి పంచాయతీ కొప్పలవారిపల్లెకు చెందిన గిరిజన మేకల కాపరి టేకుమంద ఎర్రప్ప మేకల పెంపకంతో జీవనం సాగిస్తున్నాడు. నిత్యం సుమారు 3 కి.మీ దూరంలోని దట్టమైన పూలకొండ అటవీ ప్రాంతానికి మేకల మేపడానికి వెళ్తాడు. రోజు మేకల దాహార్తి కోసం పడరాని పాట్లు పడ్డాడు. వాటి ఆర్తనాదాలు విని ఆవేదన చెంది ఎలాగైనా వాటి దాహార్తి తీర్చాలని తానే నడుం బిగించి తన సొంత నిధులతో సిమెంటు, కంకర, ఇసుక కొని తానే మోసుకెళ్లి అటవీ ప్రాంతంలోని ఓ బండపై చెక్ డ్యాం శ్రమకోర్చి నిర్మించడంతో నేడు మూగ జీవాలకు పుష్కలంగా తాగునీరు లభిస్తోంది. ఆయన ఒంటరిగా చేసిన కృషిని మేకల కాపరులతో పాటు సమీపంలోని గ్రామ ప్రజలు ప్రశంసించడం విశేషం.

## రెండవ సచివాలయం వాలంటీర్‌గా ఎసయ్య



పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 1

ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని రెండవ సచివాలయంలో వాలంటీర్‌గా ఎల్లయ్యకు గురువారం నియామక పత్రాన్ని ఎంపిడివో నూర్జహాన్ అందజేశారు. కార్యక్రమం లో వైస్ ఎంపిపి సి.బాష, ఎంపిటిసి మెంబర్లు ఇస్సాకు, చెండ్రాయుడు పాల్గొన్నారు.

## ఉప విద్యాశాఖాధికారిగా బి. వరలక్ష్మీ



రాయచోటి, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:

రాయచోటి డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా బి. వరలక్ష్మి గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా విద్యాశాఖాధి కారి కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తూ ఉన్న వరలక్ష్మీ ఉప విద్యా శాఖాధికారిగా పదోన్నతి పొందారు. అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం బాధ్యతలు స్వీకరించారు. వరలక్ష్మీ గతంలో రాయచూర్ డివిజన్ విద్యాశాఖాధికారిగా పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన వరలక్ష్మీని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, కొండూరు శ్రీనివాసరాజు రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుండుపల్లి ఎంఈవో వెంకటేష్ సన్మానించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి



పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలోని టేకూరుపేట గ్రామంలో కోనేటి సుధాకర్ (38) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు సుధాకర్ బద్వేలు ప్రాంతానికి చెందినవాడని, పోరుమామిళ్ళ మండలంలోని టేకూరుపేట గ్రామానికి చెందిన రమణమ్మను 15 సంవత్స రాల క్రితం వివాహం చేసుకొని అత్తగారి ఇంటి దగ్గర నివాసం ఉండేవారు. కానీ మృతుడు సుధాకర్ ప్రతిరోజు మద్యం సేవించే వాడన్నారు. బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు వారు వెల్లడిం చారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పోరుమామిళ్ళ ప్రభుత్వా స్పత్రికి తరలించారు. పోరుమామిళ్ళ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి : యుటిఎఫ్

ఒంటిమిట్ట సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



ఉపాధ్యాయులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు తెలిపారు. గురువారం కేసులు ఎత్తి వేయాలని తహసిల్దార్ కార్యలయం వద్ద ఉపాధ్యాయులు నిరసనను తెలిపి వినతిపత్రం ఆందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి తాను ఆదికారంలోకి వస్తే వారం రోజులలోపు సిపిఎస్ రద్దు చేస్తానని పాతపెన్షన్ విదానాన్ని ఆమలు చేస్తానని హామీ ఇచ్చియున్నారని తెలిపారు. ఇచ్చిన హామీ ఆదికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు గడచినా ఆమలు చేయకపోగా గ్యారెంటీ లేని జిపిఎస్ విదానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకురావడం ఉద్యోగులు ఉపాద్యాయులుకు ఎవరికి రుచించ లేదని కాబట్టి సిపిఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్ విదానం ఆమలు చేయాలని పోరాడుతున్న ఉపాద్యాయులపై అక్రమ కేసులు బనాయించడం ఆన్యాయమని తెలిపారు. కార్య కమంలో సుదర్శన్‌రెడ్డి, మస్తాన్‌బాషా, గ్రేస్ ప్రమీల, మంజుల, త్రివిక్రమ్‌రెడ్డి, హరినాద్‌రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

## వెనకబడిన సంచార కులాల వారికి పూలబాట..

### - రౌండ్ టేబుల్ సమావేశంలో పస్తం అంజి..



కడప కార్పొరేషన్, సెప్టెంబరు 1,

ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలేలు ఎన్నో సంవత్సరాలుగా వెనకబడిన సంచార కులాల వారికి పూలబాట వేశారని బేగా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి పేర్కొన్నారు. అన్ని కులాల వారు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అభిప్రాయపడ్డారు. కడప పాత రిమ్స్‌లోని బీసీ భవన్‌లో సంచార జాతుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పస్తం అంజి అధ్యక్షత వహించి ప్రసంగించారు. డా.బీఆర్.అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల కారణంగానే సంచార జాతుల కులాల వారు ఈ రోజు 75వ స్వాతంత్ర్య దినోతనసవంలో స్వేచ్ఛాయువతంగా పాల్గొన్నారని తెలిపారు. అనంతరం ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు సుంకేసుల బాదుల్లా మాట్లాడుతూ వెనకబడిన కులాలకు మంచి రోజులు వచ్చాయన్నారు. సంచార జాతులను కొన్ని కష్టాలు ఉన్నప్పటికీ మేలు జరుగు తోందని అభిప్రాయపడ్డారు. నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూల్ మాట్లాడుతూ సంచార జాతుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతా రన్నారు. ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. సమావేశంలో వివిధ కులసంఘాల నాయకులు పసుపులేటి మనోజ్‌కుమార్, అశోక్ బాబాయ్, యాసీన్‌బాషా, పవన్, రాముడు పాల్గొన్నారు.

## ఎద్దులవారిపల్లెలో ఘనంగా గణేష్ నిమజ్జనం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండలం ఎద్దుల వారిపల్లె పంచాయతీలో వినాయక చవితి పండగ ఘనంగా జరుపు కున్నారు. గత మూడు రోజులు క్రితం గ్రామంలో ఏర్పాటు చేసిన నిలువెత్తు వినాయక విగ్రహానికి మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రం ఎద్దుల వారిపల్లె గ్రామస్థులు వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం కోలా హలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున బాణాసంచా, ప్రత్యేక వాయిద్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ సమీపంలోని బావిలో వినాయకుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములక చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజనీ సురేంద్ర, సర్పంచ్ శ్రీనివాసులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సేవాతత్పరుడు వరప్రసాద్ అందరికీ ఆదర్శం



వరప్రసాద్‌ను సన్మానిస్తున్న వైఎస్ఆర్‌టీఎఫ్ నాయకులు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :

పులివెందుల మున్సిపల్ ఛైర్మన్, సేవాతత్పరుడు వరప్రసాద్ అందరికీ ఆదర్శమని వైఎస్ఆర్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో, నిరుపేదలకు, అన్నివర్గాల వారికి వివిధ రూపాల్లో సేవలు అందించిన వరప్రసాద్‌ను వారు కొనియాడారు. వైఎస్ఆర్‌టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు సి.కె.వెంకటనాథరెడ్డి ఆధ్వర్యంలో వరప్రసాద్‌ను ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



సర్పంచి శ్రీనివాసులును సన్మానిస్తున్న అభిమానులు

వేంపల్లె, సెప్టెంబరు 1,

ప్రభాతవార్త :

విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేంపల్లె సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవాం పుల్లయ్యతోటలోని వినాయకుడిని ఆయన దర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, వార్డు సభ్యుడు సునీల్, పుల్లయ్యతోట నగేష్, కార్యకర్తలు పవన్, శవ, యోగ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల బియ్యం పక్కదారి పట్టించారు

### మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్‌రాజు

వీరబల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



కేంద్రం ఇచ్చిన బియ్యాన్ని వైసీపీ నేతలు పక్కదారి పట్టించి పేదల కడుపు కొట్టారని వీరబల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.భానుగోపాల్ రాజు విమర్శించారు. తెలుగుదేశంపార్టి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలో బియ్యం అక్రమ రవాణా పై నిరసన కార్యక్రమం చేపట్టారు. మొదటగా స్థానిక రేషన్ దుకాణం వద్ద నిరసన చేశారు. అక్కడ నుంచి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ర్యాలీలో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేంకంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయం వద్ద బియ్యం అక్రమ రవాణాపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ తులసమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి ,జయ చంద్రారెడ్డి, నాగ సుబ్బయ్య నాయుడు, మాజీ సర్పంచ్ వెంకట రామరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజారాజు, మహిళ కమిటీ అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ ,బీసీ నాయకులు రాచరాయుడు , సీనియర్ నాయకులు సిద్దిరాజు, సీతారామరాజు, ప్రసాదరాజు, వెంకటరమణ నాయుడు, నాగప్ప నాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకచవితి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో బుధవారం ఘనంగా వినాయకచవితి వేడుకలను ప్రజలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చిట్వేలి బైపాస్‌రోడ్డులో ఉన్న వినాయక దేవాలయం నందు బుధవారం తెల్లవారుజామునుండే భక్తులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో దాదాపు 500మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉర్లగట్టుపోడు సర్పంచ్ ఎన్.గోపి, సుధాకర్, చంద్ర, మల్లికార్జున, వెంకటేష్, విజయ, కృష్ణయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసేంత వరకు ఉద్యమం ఆగదు

### రాజంపేటలో ఎస్‌టియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసేంతవరకు ఉద్యమం ఆగదని నిరంకుశ వైఖరి విడనాడాలని, ఉపాధ్యాయులపై నిర్బంధం చేసేలా వ్యవహరించడం దుర్మార్గమని ఉపాధ్యాయ సంఘాలు మండిపడ్డాయి. గురువారం రాజంపేట పట్టణంలో ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై.సుబ్రమణ్యంరాజు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బిల్లా హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆందోళన నిర్వహించారు. ఎస్‌టియు నేతలు స్థానిక మండల రీసోర్స్ కేంద్రం నుంచి ర్యాలీగా వెళ్లి తహ శిల్దారు సుబ్రమణ్యంరెడ్డికి సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులపై నిర్బంధాలను మానుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌టియు నేతలు నరసింహా, శ్రీనివాసరావు, నాగరాజు, సురేంద్ర, ప్రసాద్‌రెడ్డి, మోహన్‌రావుతో పాటు యుటిఎఫ్ నేతలు డి.నాగేంద్ర, డి.చెంగల్‌రాజు, పి.వెంకటసుబ్బయ్య, ఎం.రమణయ్య, కె.పాపయ్య, కె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

### లాస్విత చిన్నపిల్లల ఆస్పత్రి ప్రారంభోత్సవంలో మున్సిపల్, అడా ఛైర్మన్లు

బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి సిద్దవటం రోడ్డు సియస్ఐ చర్చి ప్రక్కన ప్రసాద్ దంత వైద్యశాల ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లాస్విత చిన్న పిల్లల హాస్పిటల్ ను గురువారం మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి అడా ఛైర్మన్ సింగసాని గురుమోహన్ స్టేట్ సగర కార్పొరేషన్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ చేతుల మీదుగా ప్రారంభోత్సవం.చేశారు వారికి లాస్విత చిన్నపిల్లల హాస్పిటల్ డాక్టర్ పెంచలయ్య, సాధారణంగా ఆహ్వానం పలుకుతూ శాలువా పూలమాలలతో సత్కరించి స్వీట్ బాక్స్ అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ నరసయ్య బంగారు శీనయ్య తో పాటు పలువురు నాయకులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో వినాయకుని ఉత్సవం

### శ్రీ సాయివసుధ ట్రస్ట్ ఛైర్మన్ చౌదరి వెంకటసుబ్బారెడ్డి

బద్వేల్ రూరల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త



మండల పరిధిలోని నక్కలగండి సమీపంలో గల శ్రీ శ్రీ శ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ చైర్మన్ సౌదరి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వినాయకుని మహోత్సవ కార్యక్రమం కనుల పండగ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం వినాయకుని చవితి రోజు వినాయకుని ఆరాధించడం ఆనవాయితీగా వస్తుందని తెలుపుతూ స్వామివారికి వేకువజాము నుండి ప్రత్యేక పూల అలంకరణతో పూజలను నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలను అందించారు. కోవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు వినాయక చవితి ఉత్సవాలను దూరంగా ఉండి జరుపుకోవాలని పరిస్థితి ఉందని అయితే ఈ సంవత్సరం కనుల పండుగగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వైభవంగా వినాయకుని ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శ్రీ సాయి వసుధ ట్రస్ట్ లీగల్ న్యాయవాది డి ఏ కృష్ణ, శ్రీ సాయి వసుధ ట్రస్ట్ మేనేజర్ ఆరిఫ్ భాష, సి రవిశంకర్ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకచవితి వేడుకల్లో పంతగాని

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని పాతబజారు నందు ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన వినాయకచవితి వేడుకల్లో రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీకి చెందిన రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, రాష్ట్ర తెలుగుయువత నాయకులు బొక్కసం సునీల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు కొప్పరపు అరవింద్ ఆధ్వర్యంలో పంతగానిని, బొక్కసం సునీల్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కస్తూరి దినేష్, కూని చంద్రయ్య, ఎం.అమర్, సుబ్బరాయుడుతో పాటు తెలుగుదేశానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక ఉత్సవాలు ప్రజలకు అన్నదానం



పూజలు చేస్తున్న మట్లి సర్పంచ్

వీరబల్లి, సెప్టెంబర్ 1

ప్రభాతవార్త:

మండలంలోని వినాయక చవితి పండుగ సందర్భంగా భక్తులు వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాల్లో వినాయక విగ్రహాలను పెట్టి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ముఖ్యంగా మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా మట్లి పెద్దూరులో భక్తులు, ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు నులిపురుగు మందులు తప్పక వాడాలి



రామాపురం, సెప్టెంబర్ 1

ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్నమయ్య జిల్లా ఎన్‌డి కోఆర్డినేటర్ ఇంతియాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య రీత్యా తప్పకుండా నులిపురుగు నివారణ మందులను వాడాలని ఇంతియాజ్ అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌విజయకుమార్, వినయ్‌కుమార్‌లు మండలంలో ఎంత మంది పిల్లలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలోని 8419 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందును ఆల్బెండోస్ గోలీలను (మాత్రలు) పిల్లలకు అందించడం జరుగుతుందని, వీటి కోసం యాక్షన్ ప్లాన్ కూడా తయారు చేయడం జరిగిందని ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ విజయకుమార్, వినోద్‌కుమార్‌లు ఆయనకు తెలిపారు.

## కొలువు దీరిన గాణనాధులు

### - భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు

### - ఆకట్టుకుంటున్న వివిధ ఆకృతుల బొజ్జ గుణపయ్యలు



పాపిరెడ్డిగారి పల్లెలో వెలసిన 20 అడుగుల వినాయక విగ్రహం

గాలివీడు, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక చక్కవాండ్లపల్లె, శెట్టివారిపల్లె, బస్టాండు గేటు, పాపిరెడ్డిగారి పల్లె, పక్కిరెడ్డిగారి పల్లెతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక ఉత్సవాలు బుధవారం ఘనంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా గణనాదున్ని తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు యువత, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాధుడు కొలువుదీరాడు. అందులో ముఖ్యంగా పాపిరెడ్డి గారి పల్లెలో 20 అడుగుల ఎత్తైన భారీ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, చక్కవాండ్లపల్లెలో ప్రత్యేక అలంకరణలో వెలసిన వినాయకుడి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. మండలంలోని పలు ప్రాంతాల్లో వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలు ఆకట్టుకొంటుండగా పిల్లలు, పెద్దలు, వృద్దులు గణనాధునికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహిస్తూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఉంచారు.

## అన్నమయ్య జిల్లా సోషియల్ మీడియా కోకన్వీనర్‌గా భరత్



భరత్‌కుమార్ రెడ్డి

గాలివీడు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా సోషియల్ మీడియా కోకన్వీనర్‌గా మలసాని భరత్‌కుమార్‌ను ఎంపిక చేశారు. గాలివీడు మండలం అరవీడు గ్రామానికి చెందిన భరత్ వైఎస్సార్‌సిపి పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను సోషియల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకుపోవడం, చురుగ్గా వ్యవహరించడంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తనను జిల్లా కోకన్వీనర్‌గా ఎంపిక చయడం చాలా సంతోషంగా ఉంది. వారిచ్చిన స్ఫూర్తితో రాబోవు రోజుల్లో రెట్టింపు ఉత్సాహంతో 2024లో వైఎస్సార్ సిపిని అధికారంలోకి తీసుకురావడానికి తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నాడు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి, ఎంపి మిథున్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగ రంగ వైభవంగా వినాయక చవితి



చిన్నమండెం, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం వినాయక చవితి పండుగను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో వినాయక విగ్రహాలు పెట్టి లంబోదరునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, పిండి వంటలు, పండ్లు, నైవేద్యంగా పెట్టి భక్తితో మొక్కుకొన్నారు. అలాగే అన్ని గ్రామాలలో మండపాలలో వినాయక విగ్రహాలను అర్చకులచే పూజలు నిర్వహించి ప్రతిష్టించి భక్తులు గణేష్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాణసంచా పేలుళ్ల, డప్పు వాయిద్యాలు శబ్దాలకు యువకుల కేరింతలు తోడై ప్రజలను అలరించాయి.

## 6న మండల సర్వసభ్య సమావేశం

చిన్నమండెం, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సభాభవనంలో ఈనెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు మండల అధ్యక్షురాలు సుధమాధురి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఇన్‌ఛార్జ్ ఎంపిడివో రహీం సాబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, జడ్పీటిసి సభ్యులు హాజరవుకావాలన్నారు. ఈ సమావేశంలో త్రాగునీరు, పారిశుధ్యం, జగనన్న ఇళ్లు, విద్యుత్, విద్య, అభివృద్ధి కార్యక్రమాలు తదితర పథకాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

## పేద ప్రజలకు అండగా జగన్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 1

ప్రభాతవార్త :

రాష్ట్రంలోని పేద ప్రజలకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారికి ఆర్థిక భరోసాను కల్పించి అండగా జగన్ ప్రభుత్వం నిలిచిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక 35 వ వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజీ వైసీపీ మహిళా నేత పిట్టా సుభద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అర్హత ఉండి సాంకేతిక కారణాలవల్ల సంక్షేమ పథకాలు లబ్ది చేకూరకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవ్వతాతలకు ఆయన చేతుల మీదుగా వృద్దాప్య పించన్లు పంపిణీ చేశారు. ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు ఎన్నో మేలు చేసిన ముఖ్యమంత్రిని ఆశీర్వదించి తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గురుదేవ్ విద్యాసంస్థల అధినేత రామిరెడ్డిని కుమారుడు అమర్నాథ్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వార్డు కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి స్పూకర్ భాస్కర్ ఎద్దుల రాయపరెడ్డి మార్తల గురు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలపై దాడి హేయమైన చర్య

### రాజంపేట టిడిపి ఎంపి అభ్యర్థి గంటా నరహరి

మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలంలోని మాలేపాడులో వినాయకచవితి పండగ రోజు వైసిపి నాయకులు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలపై దాడి చేయడం హేయ మైన చర్య అని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ఎంపి అభ్యర్థి గంటా నరహరి తెలిపారు. గురువారం స్థానిక దేవతానగర్‌లోని పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యానర్ల పేరుతో స్థానిక ఎమ్మెల్యేనవాజ్‌బాషా సమక్షంలోనే టిడిపి కార్యకర్తలపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. గ్రామాల్లో ఐక్యమత్యం, శాంతియుతంగా జరుపుకునే పండగను వైకాపా నాయకులు వివాద స్పదం చేయడం, రెచ్చగొట్టి టిడిపి వారిపై దాడిచేయడం పద్దతి కాదన్నారు. మూడేళ్ళులో వైకాపా అనేక అరాచకాలకు పాల్పడుతోందన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమలో నియోజకవర్గ నాయకులు జయరామ్ నాయుడు, పార్ల మెంటరీ నియోజకవరక్గ నాయకులు దొరస్వామినాయుడు, రూరల్‌అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకచవితి సంబరాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



వినాయకచవితి పండగను బుధ వారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వాడవాడ వినాయక విగ్రహాలను భారీగా ఏర్పాటు చేసి వైభవంగా పూజలు నిర్వహించారు. స్తానిక ప్రశాంతనగర్‌లో వినాయకస్వామి పూజల్లో పట్టణ అధ్యక్షులు భవానీ ప్రసాద్, ఉపాధ్యక్షులు చెక్కారామ్మోన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా పూజలునిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చరిత్రను పలువురికి వివరించారు. పూజల్లో పాల్గొన్న భక్తాదులకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శి దాదాపీర్, ముస్లిం నాయ కులు సికిందర్, టిడిపి యువత నాగేంద్ర, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## సెమిస్టర్ ఫలితాల్లో జ్ఞానాంభిక విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు ఫైనల్‌ఇయర్ డిగ్రీ ఆవర సెమిస్టర్ పరిక్షా ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కర స్పాండెట్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. ఎంపిసిలో 9.6 ప్రథమ స్తానంలో పి.సాయి నాత్, 9.31 ద్వితీయస్థానంలో ఉమాకిరణ్‌ఎన్. ఎంపిసిఎస్‌లో 9.46 ప్రథమ స్థానంలో కె.శ్రావణి, 9.4 ద్వితీయస్థానంలో మంజునాథ్, 9.65 ద్వితీయ స్థానంలో ఎస్.సాధిఖాన్సీసా, ఎంఈసిఎస్‌లో 9.36ప్రథమ స్థానంలో కె.రెహనా, ద్వితీయస్థానంలో పి.ఘనప్రియ, బిజెడ్‌సిలో 9.46ప్రథమ స్తానంలో ఎం.వెంకటసాయిరెడ్డి, ద్వితీయస్థానంలో పి.మొహసీనా తమ ప్రతిభను చాటి నట్లు తెలిపారు. గెలుపొందిన వారిని ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు అభి నందించారు. కరస్పాండెంట్ గురుప్రసాద్ మొదటి, రెండవ స్థానాలు సాధించిన వారికి రూ.1000, రూ.500లు అందజేశారు.

## యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రాజీనామా

తంబళ్లపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీ ఎఫ్) మండల అధ్యక్షుడు నాగభూషణ్ నాయక్ రాజీ నామా చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా మండ లంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నానని రెండు సార్లు యూటీఎఫ్ అధ్యక్షుడిగా నన్ను నమ్మి బాధ్యతలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి సంఘ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపుతూ తన వ్యక్తిగత కారణాల రీత్యా గురువారం యూటీఎఫ్ సంఘ అధ్యక్షుడిగా వైదొలుగుతున్నట్లు ఆయన తెలిపారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతార్త:

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడిన జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు స్థానిక అమ్మినేనివీధికి చెందిన వీరాంజనేయులు(40) రెడ్డిస్‌కాలనీలోని సచివాలయంలో వేల్పేర్ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. పించన్ పంపిణీ చేసేందుకు వెలుతుండగా ద్విచక్రవాహనం డీకొట్టి వెళ్ళిపోయింది. దీంతో జిల్లా ఏరియా ఆసుపత్రికి స్థానికులు తరలించారు. మెరుగైన వైద్యంకోసం తిరుపతికి రెఫర్ చేశారు. పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన జాహీరాబి(42) తన మేడపై బట్టలు ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తు మేడపైనుంచి కిందపడింది. గాయపడిన ఆమెను వెంటనే కుటుంబసభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్సల అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. కురబలకోట మండలం నందిరెడ్డిగారిపల్లెకు చెందిన కరామత్(35) భవన నిర్మాణ కార్మికునిగా పనిచేసి జీవించేవాడు. ఇతను ఉదయం ద్విచక్రవాహనంలో అంగళ్ళుకు వెలుతుండగా విశ్వం కళాశాల సమీ పంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొంది. దీంతో గాయపడిన ఆయన్ను జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు పొందుతున్నారు. వారి వారి పరిధిలోని పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

### యువకుడు దుర్మరణం :

వినాయక చవితి పండగ సందర్భంగా పసుపు, కుంకుమతో పాటు బట్టలు ఇచ్చేందుకు వెళ్ళిన ఓ యువకుడు రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు తంబళ్ళపల్లె మండలం, తిరుమలరెడ్డిపల్లెకు చెందిన వెంకటరమణ, సుగుణమ్మల కుమారుడు శ్రీకంఠరెడ్డి (18) పండగ సందర్భంగా గ్రామానికి సమీపంలో ఉన్న పెద్దపల్లెలో మేనత్తకు పసుపు, కుంకుమ, దుస్తులు ఇచ్చేందుకు ద్విచక్రవాహనంలో వెళ్ళాడు. పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో ముదివేడు సమీపంలోని కంకరప్యాక్టరీ వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీకంఠరెడ్డితో పాటు మరో ద్విచక్రవాహనంలో ఉన్న కురబలకోట మండల మట్లివారిపల్లెకు చెందిన రామ్మోహన్‌రెడ్డి(35) తీవ్రగా గాయపడ్డారు. వీరిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో శ్రీకంఠరెడ్డి పరిస్తితి విషమంగా ఉండడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గ మద్యలో మృతిచెందాడు. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్‌చేశారు. ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నియోజకవర్గ సమస్యలపై సిఎంను కలిసిన ఆకేపాటి

### సానుకూలంగా స్పందించిన సిఎం

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త



పులివెందులలో సిఎంను కలిసిన జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట నియోజకవర్గంలోని పలు ప్రధాన సమస్యలపై జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయిన పులపత్తూరు, రామచంద్రాపురం, తొగురుపేట గ్రామాల బాధితులకు 5 లక్షలు ఒక్కో ఇంటికి ఇస్తామని జిఒ ఇచ్చారని ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని సిఎంకు వివరించారు. ఈ మేరకు సిఎం స్పందించి తన కార్యదర్శి ధనుంజయ్యరెడ్డితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లు అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు, పింఛా ప్రాజెక్టు త్వరగా నిర్మించాలని సిఎంను కోరారు. ఒంటిమిట్ట మండల పరిధిలో సోమశిల వెనుకజలాల్లో ఒక్కో టూరిజం ప్రాజెక్టును మంజూరు చేయాలని కోరారు. రాజంపేట పట్టణంలో డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. సిద్ధవటం మండలం మాచుపల్లె వద్ద ఖాదర్‌బంగ్లా బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. టంగుటూరు - ఓబిలి బ్రిడ్జిని నిరి ్మంచాలని సిఎంను కోరినట్లు తెలిపారు. ఈ సమస్యలపై సిఎం సానుకూలంగా స్పందించినట్లు ఆకేపాటి పేర్కొన్నారు.

## కొలువుదీరిన లంబోదరుడు

పెద్దమండ్యం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



వినాయకచవితి సందర్భంగా మండలంలో వినాయక విగ్రహాలు బుధ వారం కొలువుదీరాయి. ప్రతిగ్రామంలో వినాయకుడి ప్రతిమను ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు. గత సంవ త్సరం కోవిడ్ కారణంగా విగ్రహాల ఏర్పాటు తూతూమంత్రంగా కొనసాగింది. ఈ సంత్సరం ప్రతివీధిలోను ఇండ్ల లోను విగ్రహాలను ఏర్పాటుచేసుకున్నారు. ముదస్తు అనుమతితో విగ్రహాలను ఏర్పాటు చేసి సాంస ్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పెద్దమండ్యంలో 12 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 3 రోజులపాటు ఘనంగా సాంస్క ృతిక కార్య క్రమా లు నిర్వహిస్తామని ఆర్‌అండ్‌బి శ్రీనివాసులు, గంగాధరలు తెలిపారు. ప్రజలు పూజా కార్యక్రమాలు పాటించి కలకాలం సిరిసంపదలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని కోరు కోవాలన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నోసంవత్సరాల కల...నేటికితీరింది

### బస్టాండుకు లైన్‌క్లియర్...సర్పంచ్‌బాషా

పెద్దమండ్యం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



ఎన్నో సంవత్సరాల నేటికి తీరిందని సర్పంచ్‌బాషా అన్నారు. మండల హెడ్‌క్వార్టర్ అయిన పెద్ద మండ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా బస్టాండ్ నిర్మాణంలో జాప్యం జరుగుతూ వచ్చింది. బస్టాండ్ లేక ప్రయాణికులు కూర్చోడానికి స్థలంలేక రోడ్లపైనేనిలబడి పలు అవస్థలుపడేవారు. అయితే వారి కష్టాలు తీరే రోజులు త్వరలో రాను న్నాయి. బస్టాండ్ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. తహశీల్దార్ నిర్మలమ్మ 67 సెంట్లను బస్టాండుకు కేటాయించి పట్టాపత్రాలను పంచాయితీకి అందించి నట్లు సర్పంచ్ బాషా తెలి పారు. బస్టాండ్ నిర్మణానికి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, కలెక్టర్ గిరీషాలు కృషి చేయడం జరిగిందన్నారు. నిర్మాణానికి నిధులు కూడా రూ.10లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే మార్కింగ్ వేసి నిర్మాణం చేపడతామన్నారు.

## వాడవాడలా బొజ్జ గణపయ్యకు విశేష పూజలు

వాల్మీకిపురం,సెప్టెంబర్ 1:ప్రభాతవార్త

బుధవారం వినాయక చవితి సంద ర్భంగా పట్టణంలో వాడవాడలా బొజ్జ గణ పయ్య ప్రతిమలకు విశేషపూజలు నిర్వ హించారు. స్థానిక మండపాల వద్ద విశేష అలంకరణతో కమిటి సభ్యులు ముస్తాబు చేశారు. వివిధ రకాల పూలు, విద్యుత్ అలంకరణతో భక్తులను విశేషంగా ఆకట్టు కొన్నాయి. తోటవీధి, కొత్తపేట వీధి, గంగమ్మగుడి, గాంధిపేట, కుమ్మరివీధి, ఎన్‌టీఆర్ కాలనీ వీధులలో విగ్రహాలను ప్రతిష్టించారు. కొన్ని విగ్రహాల వద్ద ఉద యం,మరికొన్ని విగ్రహాల వద్ద విశేష పూజలు జరిగాయి.ఈ సందర్భంగా ప్రదాన అర్చకులు స్వామి విశిష్ఠతను తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక విగ్రహాలను పెట్టారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో డ్రైనేజి పనులు చేపడుతాం: ఎంపిపి

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాల్లో డ్రైనేజి కాలువలు లేక ఇబ్బందిపడుతున్నారని దీనిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఎంపిపి మహమ్మద్, ఎంపిడిఓ గిరిధర్‌రెడ్డిలు తెలిపారు. గురువారం మండలంలోని ఉప్పర వాళ్ళపల్లెలో పర్యటించారు. ఈ పర్యటనలో బాగంగా వారు మాట్లాడుతూ గ్రామస్థ లకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పలువురిని విచారించారు. వీధుల్లో డ్రైనేజీ కాలువలు ఏర్పాటుకు రంగం సిద్దం చేస్తామని తెలిపారు. సంపతి కోట ప్రజాసమస్యలపై విచారించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కార్యం చంద్ర, మాజీ సర్పంచ్ వెంకట, నాయకులు చెన్నకేశవ, కిట్టన్న, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూర్లపల్లె వినాయకుడిని సందర్శించిన సుబ్బిరెడ్డి

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



పండగ సందర్భంగా బూర్లపల్లెలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని బుధవారం స్థానిక ఎంపిపి, సర్పంచ్ సుబ్బిరెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చరిత్రపై పలువురికి వివరించారు. వినాయకునిని ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి ఏడాది జరిగే ఈ పండగ వేడుకల్లో పాల్గొంటుండడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎస్‌సి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంను సందర్శించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్‌సి కాలనీలోని వినాయకున్ని సందర్శించిన ఎంపిపి, సర్పంచ్‌లకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. వినాయకుని ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించిన బూర్లపల్లె సర్పంచ్ సుబ్బిరెడ్డి, ఎంపిటిసి నాగార్జునరెడ్డిలకు గ్రామస్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వాడవాడల గణపయ్య పండగ ఉత్సవాలు

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



మండలంలోని ప్రతి గ్రామ పరిధిలో, పురవీధుల్లో వినాయక విగ్రహాలు వెలిశాయి. కందుకూరు, రంగ సముద్రం, మల్లెల, మద్దయ్యగారిపల్లె, బూచిపల్లె, అమ్మ చెరువు, అంకిరెడ్డిపల్లె, రావూరివారిపల్లె, బూర్లపల్లె, పోతుపేట, టి.సదుం, పులికల్లు చెన్నారాయునిపల్లె, వినన కర్రవాండ్లపల్లె, నవాబుకోట, మేకలవారిపల్లె, దేవప్పకోట, మదు మూరు గ్రామాల్లో వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేకపూజలు చేశారు. యువత ఉత్సాహంతో కేరింతలు కొడుతూ పండగను ఘనంగా నిర్వహించారు. మండపాలను ఘనంగా అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గణపయ్య విగ్రహాలను ప్రతిష్టించి పూలజు నిర్వహించారు. భక్తాదు లకు తీర్థప్రసాదలు, అన్న ప్రసాదాలు నిర్వహించారు. ఈ పండగ సందర్భంగా ఆయా గ్రామ ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్‌లు వైసిపి నాయకులు, కార్యకర్తలు పూజలు జరిపారు.

## సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

సిపిఎస్‌ను రద్దుచేసి ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి అధ్యక్షులు సాంబశివ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందన్నారు. ప్రతిసారి పాలకుల చేతుల్లో మోసపోతున్నారన్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రభుత్వపాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులు గతంలో ఎన్నడూ లేనివిధంగా అనేక వృత్తి సమస్యలను ఎదుర్కొంటున్నా రన్నారు. కొత్త పెన్షన్ వల్ల ఇబ్బందులు తప్పవన్నారు. పదవీవిరమణ తరువాత ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. పాతపెన్షన్ విధానం రద్దు వల్ల రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

## మైనర్ బాలిక అదృశ్యం

కలికిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని తోపుకాడ దళితవాడకు చెందిన తులసి కుమార్తె(15) గత నెల 29నుంచి కనపడడంలేదని అమ్మమ్మవారి ఇంటికి వెళ్ళి వస్తానని చెప్పినట్లు బాలిక తల్లి తులసీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలాయపల్లిలో వింత

బద్వేల్ రూరల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త



బద్వేల్ మండలం బాలాయపలిలో వింత చోటు చేసుకుంది..వినాయక చవితి రోజున బాలాయపల్లికు చెందిన మన్నెం శంకర్ రెడ్డి అనే రైతు ఇంట్లో గేదెకు రెండు తలల దూడ జన్మించింది .వినాయక చవితి రోజున రెండు తలల దూడ పుట్టడంతో వింత దూడను చూసేందుకు గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు భారీగా తరలివస్తున్నారు.

## సీఎం గారూ.. వాగ్ధానాలు మర్చిపోయారా..?

### కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో కడప ఉక్కు ఫ్యాక్టరీని పూర్తి చేస్తామని అప్పట్లో మాట ఇచ్చారని, కానీ మూడు సంవత్సరాలు పూర్తవు తున్నా ఉక్కు ఫ్యాక్టరీ ఊసే లేదని కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం కడప పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం కోసం చేసిన వాగ్ధానాలు గుర్తుంచుకోవాలన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ద్వారా కడప జిల్లాలో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామపి నమ్మబలికి మూడేళ్ళ అవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్నారు. అన్న మయ్య ప్రాజెక్టు డిజైన్ మార్చి త్వరలో నిర్మిస్తామన్న సంగతి ఏమైందన్నారు. కడప వీధుల్లో ప్రయాణం చేస్తే రోడ్ల దుస్థితి తెలుస్తుందన్నారు. ఇడుపులపాయ ఐఐటీ విద్యా ర్థుల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తమ కడప జిల్లాకు చేసిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు నీలి శ్రీనివాసరావుతో పాటు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, జిల్లా కార్యదర్శి మల్లికా బేగం, సురేష్ పాల్గొన్నారు.

## రవి గ్రూప్స్ థియేటర్ల వద్ద బుగ్గవంక రక్షణ గోడ అలైన్‌మెంట్ మార్పు తగదు

### సీపీఐ కడప నగర కార్యదర్శి వెంకట శివ

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త



కడప నగర సుందరీకరణలో భాగంగా బుగ్గవంక ప్రహరీ నిర్మాణానికి 40 అడుగులు అప్రోచ్ రోడ్డుకు అడ్డుగా ఉన్న పేదల ఇళ్లను కరోనా కష్టకాలంలో నిర్దాక్షి ణ్యంగా కూల్చిన ప్రభుత్వం రాష్ట్ర సీఎం జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి సినిమా థియేటర్లను కాపాడేందుకు నిర్మాణ ప్లానింగ్‌ను మార్చడం అత్యంత హేయమైన చర్యగా భావిస్తున్నామని సీపీఐ కడప నగర కార్యదర్శి వెంకట శివ మండిపడ్డారు. సామాన్యుడికి ఒక రకంగా, అధికారం ఉన్న వారికి ఒక రకంగా జగన్ పాలన సాగడం దారుణమన్నారు. బుగ్గవంక రక్షణ గోడ నిర్మాణం పాత ప్లానింగ్ ప్రకారమే నులు చేపట్టాలని లేనిపక్షంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల తీరుకు నిరసనగా పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాటి కలెక్టర్ అనిల్ కుమార్ సూచనల మేరకు పనులను ప్రస్తుత కలెక్టర్ కొనసాగించాలన్నారు. ఈ కార్య క్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, నగర సహాయ కార్య దర్శులు కేసీ బాదుల్లా, మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు పగడపూల మల్లి కార్జున, వడ్ల బాగ్యలక్ష్మి, శంకర్ నాయక్, లింగన్న, ఆర్.బాబు, ఏసురత్నం, రాహుల్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## విలీనం చేయడం తగదు

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త



కల్లూరు దళిత కాలనీలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూలును విలీనం చేయడం తగదని పీడీఎస్ఓ రాయలసీమ కన్వీనర్ ఓబులేసు, ఎస్ఎస్‌యూ రాష్ట్ర అధ్య క్షులు నరేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రొద్దుటూరులోని డిప్యూటీ డీఈవో నాగరాజుకు, మండల ఎంఈవో సావిత్రమ్మలకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కల్లూరు దళిత కాలనీలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూలును విలీనం పేరుతో హైస్కూలుకు చిన్న పిల్లలైన విద్యార్థులను తరలించడం అన్యాయమన్నారు. తక్షణం విలీన ప్రక్రియ మానుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 117 రద్దు చేయాలని, ఎస్సీ ఎస్టీ కాలనీలోని స్కూళ్లను విలీనం పేరుతో రద్దు చేయడం తగన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ముల్లపాకు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## భక్తి జీవన విధానం కావాలి

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త

భక్తి జీవన విధానం కావాలని ఉప్పరపల్లి ఆశ్రమం స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి అంటే కేవలం భగవత్ సంబంధమైన పూజలు, వ్రతాలు, నోములు, అభిషేకాలు వంటి సత్కర్యలు మాత్రమే కాదని, జీవన స్రవంతిలో సాధారణంగా ఎదురయ్యే సమస్యలు, కష్టనష్టాలను అధిగమించడం కోసం భగవంతుని ఆశీస్సులనర్థిస్తూ చేసే కార్యక్రమాలు కాదన్నారు. ఈ కష్టం గట్టెక్కితే హుండీలో ఇంత సొమ్ము సమర్పించుకోవడం, కోరికలు తీరితే భగవంతుడు అనుగ్రహించడాని ఆనందపడడం లేకుంటే ఆ దేవుడికి తమపై దయ కలగలేదని బాధపడడం, భక్తి అనిపించుకోదని చెప్పారు. భగవంతుడు మనం ఇచ్చే ముడుపులు, కానుకల కోసం ఎదురుచూస్తాడా, కాసులు కురిపించిన వారికి కరుణిస్తాడా? అలా భావించడం ఎంతో అమాయకత్వమన్నారు. అందుకే భగవంతునిపై భక్తిని ఒక జీవన విధా నంగా మార్చుకోవాలి తప్ప మొక్కులకు, కానుకలకు పరిమితం కారాదన్నారు.

## డిమాండ్ల సాధన కోసం ఎల్ఐసి ఏజెంట్లు నిరసన

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతార్త:

ఎల్ఐసి ఏజెంట్లు డిమాండ్లను పరిశరించాలని లీయాఫి జేఏసి ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు చేపట్టినట్లు ఆసంఘ అధ్యక్షులు జివి.రమణ, కార్యదర్వి చెక్కా రామ్మోహన్‌లు అన్నారు. గురువారం స్థానిక ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఎల్ఐసి ఏజెంట్లు ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 66సంవత్సరాలుగా ఎల్ఐసి సంస్థ అభివృద్ధి కోసం ఏజెంట్లు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అయితే సంస్థ యాజమాన్యం డిమాండ్లను పరిష్కరించడంలో వెనకంజు వేస్తున్నారన్నారని తమ డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా కోరారు. ఎఈ కార్యక్రమంలో లీయోఫి, జేనేసి నాయకులు సి.రాజారెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులునాయుడు, ప్రకాష్, చంద్రశేఖర్‌రెడ్డి, శేషాద్రిరావు, ప్రసాద్, హరి ప్రసాద్, మధుసూదన్, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

## 19నెలల శిక్షణకు 21మంది నర్సింగ్ సిబ్బంది

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతార్త:

మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పుతిలో 19నెలల నర్సింగ్ శిక్షణకోసం నర్సింగ్ సిబ్బంది విచ్చేశారు. పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న 21మంది ఏఎన్ఎంలకు ప్రభుత్వం జిఎన్ఎంలుగా పదోన్నతి కల్పిస్తూ 5నెలల తిరుపతిలో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏఎన్ఎంలను మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి పంపారు. తిరుపతిలో నర్సింగ్ సిబ్బంది చేసే విధులన్నీ నిర్వహించాల్సి ఉంటుందని సూపరిండెంట్ డాక్టర్ ఆంజినేయులు తెలిపారు.

## తోలుబొమ్మలాటకు జీవం పోసిన గణేష్ యూత్

తంబళ్లపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త



దశాబ్దాల కిందట సినిమా బొమ్మలేని సమయంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు తోలు బొమ్మలాట వినోదభరితంగా ఉండేది. కాలక్రమేనా తోలుబొమ్మలాట కనుమరుగైంది. తంబళ్లపల్లె గణేష్ యూత్ సభ్యులు వినాయక చవితి సందర్భంగా తోలబొమ్మలాట ఏర్పాటు చేసి నాటి చిరస్మరణీయమైన ఘటాన్ని ఆవిష్కరించారు. బుధవారం రాత్రి పాత జూనియర్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన తోలుబొమ్మలాటకు విశేష స్పందన లభించడంతో పాటు పురాతన కళలకు జీవం పోస్తున్న గణేష్ యూత్‌కు అభినందనలు వెల్లువెత్తాయి.

## వైభవంగా వినాయక చవితి వేడుకలు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో బుధవారం వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తంబళ్లపల్లె మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో నిలువెత్తు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. మండలంలో ఎక్కువ శాతం మట్టి వినాయక విగ్రహాల కోసం జనాలు ఎగబడ్డారు. చిట్టి వినాయక విగ్రహాలు, మట్టి దివ్వెలు, పలు రకాల పూలు, వెలగపండ్లు, చెరకు గడలతో పాటు పూజా సామగ్రికి ఎనలేని గిరాకీ ఏర్పడింది. మహిళలు పెద్దఎత్తున విగ్రహాల వద్ద పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తంబళ్లపల్లె గణేష్ యూత్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

ములకల చెరువు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త



వినాయక చవితి వేడుకలు బుధ వారం మండలంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లోని ప్రజలు ఆయా గ్రామాల్లో వినాయక బొమ్మలు నెలకొల్పి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత రెండేళ్లుగా కరోనా కారణంగా పండగ బోసిపోయిన సంగతి విధితమే. అయితే ఈ ఏడాది వినాయక విగ్రహాల ధరలు పెరిగిన ప్రతి గ్రామంలోనూ వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహాల వద్ద రాత్రి వేళల్లో భజన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పై డీవై స్వామి పర్యవేక్షించారు.

## విద్యకు పేదరికం అడ్డుకారాదు..

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త



స్థానిక కడప నగరంలోని బిస్మిల్లా నగరలో వైఎస్ఆర్ సీపీ మైనార్టీ నాయకులు గోరుగోల్డ్ వారి ఆధ్వర్యంలో ముందస్తుగా దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు మరియు ప్లేట్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేకే జనం కోసం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ ఖాదర్‌బాషా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పేదలకు రాజశేఖర్‌రెడ్డికి ఎంతో ప్రాణం పేదవారు విద్యార్థి విద్యకు దూరం కాకూడదని విద్యకు పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ బాగా చదివి రాష్ట్రం పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాదిక్, ఉపాధ్యాయులు యాస్మిన్, ముస్లిం మైనార్టీ నాయకులు రఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కళాజాత

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు బుధవారం వినాయక చవితి సందర్భంగా జిల్లా రీజనల్ మేనే జర్ ఆధ్వర్యంలో జిల్లాలో కళాజాత కార్యక్రమాలు 5 రోజులు జిల్లాలో నిర్వ హిస్తు న్నామని బృంద సభ్యులు విభూత జయ రాం అన్నారు. కాలుష్య నివారణకు మట్టి గణపతులు వాడడం ముఖ్యమన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ రసాయ నిక రంగులు వేయడకుండా మట్టి గణపతుల ద్వారా వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం కాలుష్య నియంత్రణకు మంచి దన్నారు. కార్యక్రమంలో సభ్యులు సాయికుమార్, టి.నారాయణ పాల్గొన్నారు.

## 17వ రోజుకు ఆప్కోస్ నిరసన

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త



ఏపీ స్టేట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రిమ్స్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం 17వ రోజు రిమ్స్ ఓపీ బ్లాక్ వద్ద ఉద యం 8.30 గంటల నుంచి 9 గంటల వరకు నల్ల బ్యాడ్జీలతో ఆప్కోస్ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, మాజీ అధ్యక్షులు వరపుత్ర మాట్లాడుతూ రిమ్స్ ఆప్కాస్ ఏర్పడి దాదాపు 2 సంవత్సరాలు అయినప్పటికీ ఇంత వరకు చనిపోయిన కార్మికుల కుటుంబా లలో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి అన్నారు. ఆప్కాస్‌లో పనిచేసే కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఆప్కాస్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఉపాధ్యక్షులు భాస్కర్, సహాయ కార్యదర్శులు కొండయ్య, సురేష్, కమిటీ సభ్యులు గంగన్న, లక్ష్మయ్య, రామ చంద్ర, కన్నయ్య, సురేష్, వరపుత్ర, చెన్నయ్య, ఏసన్న పాల్గొన్నారు.

## మేము విధులు ఎక్కడ నిర్వర్తించాలి?

### సచివాలయ ఉద్యోగుల ఆవేదన

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త



2 సంవత్సరాల క్రితం సచివాలయ ఉద్యోగులుగా పరీక్షల్లో ఎనర్జీ అసిస్టెం ట్లుగా ఎంపికై సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నామని అయితే విద్యుత్తు శాఖాధికారులు తమ పరిధిలో పని చేయాలని అంటున్నారని మేము సచివాలయంలో పనిచేయాలనా లేక విద్యుత్తు శాఖ పరిధిలో పని చేయాలనా సచివాలా అని ఎనర్జీ మండల అధ్యక్షుడు విజయుడు పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె, రామాపురం, వీరబల్లి మండల ఎనర్జీ అసిస్టెంట్లు విద్యుత్తుశాఖ ఏడీ వెంకట సుబ్బయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు సచివాలయంలో బయోమెట్రిక్ వేసుకొని గ్రామాల్లో విద్యుత్తు శాఖపై విధులు నిర్వహించి సాయంత్రం ఐదు గంటలకు బయోమెట్రిక్ వేస్తున్నామని వారన్నారు. ఏదో ఒక చోట ఒక విధులు కల్పించేటట్లు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ అసిస్టెంట్లు ఓబు లేసు, కుమార్, నరసపింహ, శివ ప్రసాద్, ఆది, నరసింహులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

## వాడవాడలా గణనాథుడు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త



వినాయక చవితి పురస్కరించఉకొని మండలంలోని వాడవాడలా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుంచి 9 రోజుల పాటు గణ నాథునికి ఘనంగా పూజలు నిర్వహించనున్నారు. లక్కిరెడ్డిపల్లెలోని లక్కిరెడ్డి పల్లె, పందిళ్లపల్లె, మద్దిరేవుల, దిన్నెపాడు, బి.ఎర్రగుడిపాలెం, గొల్లపల్లె, కోనం పేట, దప్పేపల్లి, చౌటపల్లె, దిన్నెపాడు, అనంతపురం, బూడిదగుంటపల్లి, అప్ప కొండయ్యపల్లి గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేశారు. లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలో 15 అడుగుల వినాయక స్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఉపాధ్యాయులు రామసుబ్బయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక స్వామి కమిటీ సభ్యులు రమణ, గురు స్వామి, రమణ, ఏడుకొండలు, సాయి, మనోజ్, నాగేంద్ర, దేవరాజు, పురుషో త్తం, భక్తులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం కేసు నమోదు

కలికిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



మండలంలోని గుట్టపాళ్యం పంచాయతీకి చెందిన దిగువ కంభంవారిపల్లెకు చెందిన చిన్న ఎల్లయ్య కుమారుడు సునీల్ కుమార్ (21) గత నెల 28న ఇంటినుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదని అప్పటి నుంచి అదృశ్యమైనట్లు యువకుని తండ్రి ఎల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఏఎస్ఐ మధు సూదనచారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఐదురోజులుగా ఆచూకి తెలియక పోవడంతో వాల్మీకిపురం సిఐ డిఎన్.సురేష్ ఆదేశాల మేరకు వివిధ కోణాల్లో దర్యాప్తును సాగిస్తున్నారు. గురువారం గ్రామాన్ని ఏఎస్ఐ సందర్శించారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు : ఎంపిపి

నందలూరు, సెప్టెంబరు 1 ప్రభాతవార్త

నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధికి సంబంధించి కమిటి వేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశానుసారం 7 మందితో కూడిన కమిటి వేశారు. ముందుగా మండల పరిషత్ ఛైర్మన్ ఆసుపత్రి ఛైర్మన్‌గాను, డాక్టర్లు కన్వీనర్‌లుగా ఎంపిడిఓ, తహశిల్దారు, సర్పంచ్‌లు మెంబర్స్‌గా కమిటిని వేసి ఆసుపత్రి అభివృ ద్ధికి దోహదపడే విధంగా ఉండాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఛైర్మన్‌గా నియమితులైన ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజ లందరికి ఆరోగ్యం ముఖ్యమని ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి ఆశాలు, ఎఎన్ ఎంలు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల ఆరోగ్య విషయాలపై ఆరా తీయాలని ఆయన కోరారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆరోగ్యం పట్ల మార్పులు వస్తున్నందున ఎఎన్ఎంలు అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు, మినీ ఆరోగ్య కేంద్రాల్లో పర్యటనలు తప్పనిసరిగా చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు సృజన, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ సౌభాగ్యమ్మ, తహశి ల్దారు ఉదయ్‌శంకర్‌రాజు, సిహెచ్ఓ నరసింహా, ఆడపూరు గ్రామ సర్పంచ్ చైత న్యభారతి, ఆసుపత్రి సూపర్‌వైజర్‌లు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

### జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**



మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి స్వయం సమృద్ధి సాధించాలని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. ఆకేపాటి ఎస్టేట్‌లో రోటరీక్లబ్ ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని క్లబ్ జిల్లా ఛైర్మన్ మాధవిదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోటరీక్లబ్ సమాజానికి అవసరమైన అన్ని సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకొంటుందన్నారు. మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లభించేలా చేయాలన్న ఉద్దేశ్యంతోనే శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. జిల్లా ఛైర్మన్ పి.శ్రీమాధవిదేవి మాట్లాడుతూ జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి చొరవతో కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ వి.గురుప్రతాప్‌రెడ్డి, ఇన్నర్‌విల్‌క్లబ్ సెక్రటరి విజయలక్ష్మీ, డాక్టర్ భాగ్యవతి, డాక్టర్ వేదవతి, మాజీ ఛైర్మన్ ఒవి శివారెడ్డి, రోటర్లీకబ్ అధ్యక్షులు పోలి మురళిరెడ్డి, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాసులుయాదవ్, మందపల్లె సర్పంచ్ శ్రీహరి, శేషమాంబపురం సర్పంచ్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోరుతూ కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా

**రాయచోటి, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:**



సిపిఎస్ రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని గురువారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయంలో ఎపి ఎన్జీవో నాయకులు ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై. ప్రసాద్ యాదవ్, రాయచోటి ఎపి ఎన్జీవో అధ్యక్షుడు ఎం. వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి జబ్బీర్ లక్కిరెడ్డిపల్లి ఎన్జీవో అధ్యక్షుడు బలరామరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పిఆర్సీ ప్రకారం జీతాలు ఇవ్వాలని, 11 పిఆర్సీలో పరిష్కారం కాని డిమాండ్లను పరిష్కరించాలని దీర్ఘకాలంగా పెండింగ్‌లో పిఎస్ ఎపిజి ఎల్ఐలో మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఎజిపిఎస్ మంజూరు చేయాలని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ముఖ ఆధారిత బయోమెట్రిక్ హాజరు రద్దు చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో తొలగించిన ఉపాధ్యాయులను విధులలోకి తీసుకోవాలని, మెడికల్ రివంబర్ సిమెంట్ కాలం మరో ఏడాది పొడిగించాలని గ్రామ, వార్డు సచివాలయంలో ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు, రాష్ట్ర కన్వీనర్ విశ్వనాథరెడ్డి, ఎన్జీవో నాయకులు ఆర్. జయచంద్ర, దేవేంద్ర, ప్రతిభ మహమ్మద్ బాషా, మహదేవ విశ్వనాధ పొలంరాజు శ్రీనివాసులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాడవాడలా వెలసిన గణనాథులు

**దువ్వూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



బుధవారం వినాయక చవితి పండగ సందర్భంగా మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో వాడ వాడలా వినాయక విగ్రహాలను నెలకొల్పి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో 2, 3 విగ్రహాలను ఈ ఏడాది నెలకొల్పడం విశేషం. గత 2 సంవత్సరాలుగా కరోనాతో పండగను ఇళ్లకే పరిమితం చేశారు. ఈ ఏడాది కరోనా తగ్గడంతో ప్రజలు వినాయక చవితిని ఉత్సాహంగా జరుపుకున్నారు. దువ్వూరులోని పుల్లయ్యవీధి, అశోక్‌నగర్, ఇందిరా నగర్, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. విగ్రహాల వద్ద దువ్వూరు ఎస్సై కేసీ రాజు భద్రతా ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లు కూడా కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు.

## వాడవాడలా గణపతి విగ్రహాలు

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరులోని అన్ని మండలాల పంచాయతీలలో వాడవాడలా వినాయకుడి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది గణేష్ విగ్రహాలను వీధి వీధినా విద్యుత్ దీపాలతో అలంకరించి అత్యంత భక్తిశ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా గ్రామాల్లో వినాయకుడి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు.

## సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలు

**కడప క్రైం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



సెప్టెంబరు 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నా 24 గంటల ముందు లిఖిత పూర్వకంగా పోలీసు వారికి అర్జీ ఇచ్చి వారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. అలా కాని పక్షంలో చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ఒంటిమిట్టసెప్టెంబర్1ప్రబాతవార్త:**



మండలంలో బుధవారం వినాయక చవితి వేడుకలనుప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పటు చేశారు. ఘనం గా పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఒంటిమిట్టలోని కల్లావీది, మాడావీది, మెయిన్‌బజారు.హరిజనవాడ, కోదండరామ కాలనీ,దేవాలయం వీది, తదితర ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు.

## గణనాథునికి ఘనంగా పూజలు

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



కడప నగరంలోని మురాదియాలలో గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించినట్లు విగ్రహ కమిటీ సభ్యులు పూసపాటి వెంకట రమణ తెలిపారు. వినాయక చవితి సందర్భంగా వీధిలో విగ్నేశ్వరుని విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తిభావంతో పూజలు జరిపి వినాయకునికి నైవేద్యం సమర్పించామన్నారు. సాయంత్రం వివిధ దేవతల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వినాయక పండగ సందర్భంగా శ్రీవిష్ణు ప్రియ ఇన్‌ఫ్రా సర్వీసెస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు భువనేష్,నారాయణ, నాగేష్, మహేష్, రాము పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడు అందరికీ సకల శుభాలు ప్రసాదిస్తారని వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి గరుడాద్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త, యువ నాయకులు అక్షయ్‌రెడ్డిలు అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గురువారం కడపలోని 26వ డివిజన్‌లోని మాసాపేటలో బండారు వంశీ, యనమల రవి ఆధ్వర్యంలో శ్రీశ్రీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచిపేరు తేవాలి

### - లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్

**రామాపురం, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:**



విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం ఆత్మహత్యల నివారణపై లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్, రామాపురం ఎస్ఐ జయరాములు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో ఫెయిల్ కావడం వల్ల, ప్రేమ విఫలం అయ్యిందని, అయినవారిని కోల్పోవడం వల్ల, హీరో, హీరోయిన్‌లపై అభిమానంతో, నిరుద్యోగం, తల్లి దండ్రులను అరచకాలు పెట్టడం, అడిగిన వస్తువులు తల్లిదండ్రులు తీసి ఇవ్వకపోవడం, ఉద్యోగం రాలేదని కోపంతో ఎవ్వరూ ఆత్మహత్య చేసుకోరాదన్నారు. బాగా కష్టపడి చదువుకోవాలని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలాదేవి, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి వర్యా...

## మా గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

### - కాపుపల్లె గ్రామస్థుల మొర

**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి వర్యా.. మా గోడు వినండి.. మా సమస్యలను పరిష్కరించండని మంగంపేట పంచాయతీలోని కాపుపల్లె, అరుంధతీవాడ, హరిజనవాడ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కడప, పులివెందులలో సీఎం పర్యటన సందర్భంగా ఆయన ఇవే మా హారతుల సుమాంజలంటూ గ్రామస్థులు ముక్తకంఠంతో సమస్యలను వినిపిస్తున్నారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం మంగంపేట ముగ్గురాయి గనులు ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవని అవి 1977లో ఏపీఎండీసీ వారు మైనింగ్ పనులను మంగంపేటలో ప్రారంభించడం జరిగింది. అప్పటి నుంచి గనుల విస్తరణకు మంగంపేటలో ఉన్న గ్రామాలు చుట్టుపక్కల ఉన్న భూములను ఏపీఎండీసీ కొనుగోలు చేసింది. గనుల అభివృద్ధి కోసం గ్రామస్థులు సహకరించి కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను మైనింగ్‌కు కట్టబెట్టారు. ఇందులో భాగంగా మైనింగ్ కోసం వేస్ట్ మట్టిని డంప్ చేసేందుకు అతి దగ్గరలో ఉన్న మా మూడు గ్రామాల మా భూములను సంస్థ తీసుకొని ఏదో ఒక ప్రాంతానికి తరలించాలని గత ప్రభుత్వం నుంచి మేము డేంజర్ జోన్‌గా మా గ్రామాలను ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఎటువంటి పురోగతి లేకుండా పోతోందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. చుట్టుపక్కల కాలుష్యంతో మా గ్రామాలు కొట్టుమిట్టాడుతున్న సంస్థ కానీ, పాలకులు కానీ పట్టీపట్టన్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అనేక మందికి శ్వాసకోశ వ్యాధులు సోకి పలువురు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మీడియా ముందు తమ గోడు పలుమార్లు వినిపించినా గతంలో ఓదార్పు యాత్రలో భాగంగా మంగంపేటకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి మా సమస్యలను తీసుకెళ్లడం జరిగిందన్నారు. మన ప్రభుత్వం రాగానే అన్ని సమస్యలు పరిష్కరించి మంగంపేట అభివృద్ధికి సహకరిస్తామన్నారు. మంగంపేట నాకు 2వ పుట్టినిల్లని ఆయన చెప్పడం జరిగిందని ఆ నాటి నుంచి నేటి వరకు మా గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని, కనీసం స్పందించిన పాపానపోలేదని పలువురు విమర్శిస్తున్నారు. సురక్షిత ప్రాంతాలకు మా గ్రామాలను తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ముగ్గురాళ్ల గనుల వల్ల ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా మా ప్రాంత ప్రజలపై ఇసుమంత కూడా జాలి చూపకుండా గ్రామాల్లో మట్టి తోలుతూ గ్రామాల్లోని ప్రజలను రోగాల బారిన పడేలా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గనుల విస్తరణ పనులను విస్తరిస్తూ గ్రామాల వైపు మట్టిని తోలుతూ మమ్మల్ని ఇబ్బందులు పెడుతూ మాకు ఎలాంటి న్యాయం చేయకుండా చులకన భావంతో చూస్తున్నారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. మాకు అన్ని విధాలా కాలుష్య కోరల నుంచి రక్షించి మాకు, మా భూములకు పరిహారం అందించి మా గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గ్రామస్థులు యువ ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు. ఆయన తన తండ్రి బాటలో గనుల విస్తరణ కోసం ఇళ్లు భూముల ఇచ్చిన మంగంపేట ప్రజలకు అండగా ఉండి గ్రామస్థుల సమస్యలు పరిష్కరించాలని వారు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నారు.

## వాడవాడలా వేడుకగా వినాయకచవితి

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**



సర్వవిఘ్నాలు తొలగించే వినాయకుని మండపాలతో వినాయకచవితి పండుగ ఘనంగా జరిగింది. బుధవారం రాజంపేట పట్టణంలో వీధి వీధినా వినాయకమండపాలు ఏర్పాటు చేశారు. భక్తిభావంతో పూజలు నిర్వహించారు. కసిరెడ్డి నరసింహారెడ్డినగర్‌లో వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నూనెవారిపల్లెలోని గణపతి ఆలయంలో కూడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మికశోభ నెలకొంది. కోలాహలంగా యువత వినాయకచవితి వేడుకల్లో పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికాబద్ధంగా చెత్తను తరలించాలి

### ఆకస్మిక తనిఖీలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**



రాజంపేట మున్సిపాలిటి పరిధిలో చెత్తను తరలించే విషయంలో పారిశుద్ధ్య కార్మికులు పక్కా ప్రణాళికతో పనులు చేయాలని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ఆదేశించారు. గురువారం స్వయంగా పలుచోట్ల చెత్త నిల్వలు పేరుకుపోవడంతో స్వయంగా తనిఖీ చేశారు. నూనెవారిపల్లె రోడ్డులోని పార్కు వద్ద చెత్తను తరలిస్తున్నప్పుడు అక్కడికి చేరుకొని పారిశుద్ధ్య కార్మికులతో మాట్లా డారు. ప్రధాన రహదారులు, జనం ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో త్వరగా చెత్తను తరలించాలని ఆదేశించారు.ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చేంతవరకు చెత్తను తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు అని కోరారు. పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించమని స్పష్టం చేశారు. ప్రజలు కూడ చెత్తను ఎక్క డపడితే అక్కడ పారవేయవద్దని మున్సిపల్ ఛైర్మన్ కోరారు. మున్సిపాలిటి పారిశుద్ధ్యం సిబ్బందికి ప్రజలు సహకరిస్తే పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందన్నారు.

## 7వ తేదీ లోగా ఈకేవైసీ చేయించుకోవాలి

**దువ్వూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**

ప్రధాన మంత్రి కిసాన్ నిధికి ఈనెల 7వ తేదీ లోగా రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. గతంలో ఈకేవైసీకి ఆగస్టు 31 వరకు గడువు ఉండేదని, కేంద్ర ప్రభుత్వం దీనిని 7వ తేదీకి పొడిగించిందన్నారు. మండలంలో ఇంకా 20% రైతులు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని, వెంటనే మీ సేవ, ఆన్‌లైన్, గ్రామ సచివాలయాల్లో చేయించుకోవాలన్నారు. లేకపోతే అక్టోబర్ నెలలో పీఎం కిసాన్‌నిధికి సంబంధించి రూ.2వేలు జమ కాదని కావున రైతులు తప్పక ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

## హామీలు అమలు చేయమంటే.. అరెస్టులు చేయిస్తారా

### ఫ్యాప్టో జిల్లా నేతల నిలదీత

**బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**



ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే, ఉద్యమాలపై ఉక్కు పాదం మోపి, ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టులు చేయిస్తారా అని ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ జి.వెంకటసుబ్బారెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఎస్టీయూ జిల్లా నాయకులు ఎన్.వెంకటసుబ్బయ్య లు ప్రభుత్వాన్ని నిలదీశారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యమాలపై నిర్బంధాలను ఆపాలని, ఉపాధ్యాయులపై అక్రమంగా పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ ఒకటో తేదీ సాయంత్రం బద్వేల్ లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్, ఎస్టీయు నాయకులు సి.రామచంద్ర రెడ్డి, ఎస్.శశిధర్ కుమార్. విజయ కుమార్ రెడ్డి సి.నరసింహారెడ్డి, సి.కంచిరెడ్డి,టి.శివ ప్రసాద్, పద్మనాభరావు, సి.తిరుపతిరెడ్డి, విజయ భాస్కర్, పి.చక్రపాణి, గోవిందు,కె.గంగయ్య, నూర్ భాషా, తిరుపాల్ రెడ్డి, ఎస్.వరలక్ష్మి,మేరీ జయశీల, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీరంగడి నూలు పూజోత్సవాలు

**పులివెందుల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**



ప్రసిద్ధిచెందిన శ్రీరంగనాథస్వామి ఆలయ నూలు పూజోత్సవాలు పులివెందులలో గురువారం నుండి ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వాములకు ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం హనుమద్వాహనంపై ఉత్సవమూర్తులను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈవో రమణ, ప్రధాన అర్చకులు సోమేపల్లె రాజేష్‌శర్మ, మాజీ ఛైర్మన్ పబ్బతి నారాయణ, ఆలయ ధర్మకర్తలు మాధవాచారి, మల్లికార్జున, దశరథరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### సమీక్షా సమావేశంలో కలెక్టర్ గిరీష పిఎస్

**రాయచోటి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులపై తహసీల్దార్ లు ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పెండింగ్ కోర్టు కేసులు, హౌస్ పట్టా ఈకెవైసి, మ్యుటేషన్ కరెక్షన్స్, ట్రాన్సక్షన్, రిజెక్ట్, పిఓఎల్ ఆర్ పై ఆర్ డిఓలు, తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. హైకోర్టు కేసులకు సంబంధించి కేసు నమోదుపై ఫైనల్ డిస్పోజల్, కౌంటర్ దాఖలు, ఇంటీరియల్ ఆర్డర్, ఆర్డర్స్ ఇష్యూపై సంబంధిత తహసీల్దార్ లతో ప్రస్తుత కేసుల పరిస్థితి పై జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. హైకోర్టు నుంచి వచ్చిన కేసులు ఫైనల్ ఆర్డర్స్ అమలు పరచాలి...అవకాశం లేనిచో అప్పీలుకు వెళ్లాలన్నారు. అలాగే పెండింగ్ కేసులు మధ్యంతర ఉత్తర్వులు వచ్చినట్లయితే.. మధ్యంతర ఉత్తర్వులు అమలు పరచాలి...లేనిచో స్టే ఆర్డర్ రద్దు పరచడానికి పిటిషన్ దాఖలు చేయాలన్నారు. తహసీల్దార్ లు అంత సత్వరమే కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కోర్టు కేసులు, కౌంటర్ ఫైల్ దాఖలు, ఇంకా పెండింగ్ లో ఉన్న కేసులపై పూర్తి వివరాలతో శనివారం సాయంత్రం కలెక్టరేట్ కు తీసుకొని రావాలని తహసీల్దార్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నవరత్నాలు - పేదలందరికీ ఇంటి పట్టా పంపిణీ ఈ కేవైసీ 96% జరగాలని తహసీల్దార్ ను ఆదేశించారు. పట్టా ఇచ్చి ఉంటే వెంటనే ఈ కేవైసీ కూడా తప్పకుండా చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్, రిజెక్ట్ పై జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించి మ్యుటేషన్ డాక్యుమెంట్లు ప్రాపర్ గా డిజిటల్ అసిస్టెంట్లు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్, రిజెక్ట్ పై ప్రాపర్ గా ఎంక్వయిరీ చేయాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే పిఓఎల్ ఆర్ రీసర్వే క్వాలిటీతో చేయాలని సూచించారు. అజమాయిసిపై విఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. సమీక్షలో డిఆర్ ఓ సత్యనారాయణ, ఆర్ డిఓలు రంగస్వామి, మురళి, కోదండరామిరెడ్డి రెడ్డి, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## వైభవంగా గణనాధునికి విశేష పూజలు

**బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :**





బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని ఎన్ జీవో కాలనీ బీఎస్ఎన్ఎల్ కార్యాలయం గాంధీనగర్ ఫైర్ ఆఫీస్ వెనుక సుమిత్రానగర్ తెలుగు గంగ కాలనీ తోపాటు పలు చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామివారికి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.సిద్దవటం రోడ్డు ఎన్ జీవో కాలనీ వద్ద వినాయక స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు బోవిల్ల యానాదిరెడ్డి పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈశ్వరరెడ్డి నాగిరెడ్డి శంకర్ రెడ్డి సుబ్బారెడ్డి మడియాల సుబ్బయ్య రామకృష్ణారెడ్డి రామచంద్రారెడ్డి పెంచలరెడ్డి తోపాటు పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక ఉభయదారులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు కోటపాటి వెంకట సుబ్బారెడ్డి రమణారెడ్డి పుల్లారెడ్డి ఓబుల్ రెడ్డి తో అమర్నాథ్ రెడ్డి తో పాటు పలువురు కమిటీ సభ్యులు ఆధ్వర్యం లో స్వామివారికి వైభవంగా విశేష పూజలు నిర్వహించారు అలాగే ఫైర్ ఆఫీసర్ వెనుక నిమ్మకాయల శివారెడ్డి కండక్టర్ జయరామ్ చంద్రా రెడ్డి పెంచలరెడ్డి బాలిరెడ్డి రామాలయం దగ్గర మాడపూరు వెంకటరమణ హరి పెంచలయ్య తోపాటు పలువురి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఉభయదారులకు విశేష పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందజేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్‌సీపీ పాలనలో ఆరోగ్య రంగానికి అనారోగ్యం

### - తులసిరెడ్డి

**వేంపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**



వైఎస్ఆర్‌సీపీ పాలనలో ఆరోగ్య రంగానికి అనారోగ్యం చేసిందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. గురువారం వేంపల్లెలోని 50పడకల ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. పేరుకే 50పడకల ఆసుపత్రి అని, సేవలు అధ్వానంగా ఉన్నాయన్నారు. ఇక్కడ 11మంది వైద్యులకు గాను ఇద్దరే ఉన్నారని, అందులో ఒకరు డెప్యుటేషన్‌పై వెళ్లారన్నారు. కనీసం పోస్టుమార్టం కూడా చేయలేని దుస్థితి నెలకొందన్నారు. పులివెందులలో 100 పడకల ఆసుపత్రి ఉన్నా 23మందికి 10మంది వైద్యులు మాత్రమే ఉన్నారన్నారు. ముగ్గురు గైనకాలజిస్టులు ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా లేరన్నారు. రాష్ట్రంలో దాదాపు అన్ని ఆసుపత్రుల పరిస్థితి ఇలాగే ఉందన్నారు. ప్రభుత్వం ఆగస్టు 15న ఫ్యామిలీ డాక్టర్ కన్సెప్ట్‌ను అమలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించి చతికిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీగాల రామకృష్ణ, మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉత్తన్న, బద్రి, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**కమలాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



కమలాపురం మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామంలో గురువారం ఘనంగా వినాయక నిమజ్జనం నిర్వహించారు. కోలాటం బృందంతో కేరింతలతో ఘనంగా నిర్వహించారు. రెండు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలి

**వేంపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**



నేత్రదానంపై ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె బ్లడ్ బ్యాంక్, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు. వేంపల్లెలోని శ్రీవాసవి కల్యాణ మండపంలో బుధవారం నేత్రదానం చేయుటకు ముందస్తుగా పేర్లు నమోదు కార్యక్రమం నిర్వహించారు. తమ మరణానంతరం నేత్రదానానికి అంగీకారం తెలుపుతూ ముందస్తుగా పేర్లు నమోదు చేసుకున్న వీణా క్లాత్‌స్టోర్ యజమాని పుల్లగూర అరవింద్, ఆర్యవైశ్య యువన సంఘం అధ్యక్షుడు దొంతు సుమన్, కార్యదర్శి దొంతు సతీష్‌లను వేంపల్లె పట్టణ సీఐ సీతారామిరెడ్డి అభినందించారు. అనంతరం నేత్రదాన వీలునామా పత్రాలు సీఐ చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమంలో సుమాఉ 200కుటుంబాలు ముందస్తు పేర్లు నమోదు చేసుకున్నారు.కార్యక్రమంలో గండి దేవస్థాన ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు, వాసవి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ రాయవరం సురేంద్ర, గండి వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు రాయవరం శివరావు, అవోపా అధ్యక్షుడు గోవర్ధ న్, స్నేహిత అమృతహస్తం సేవా సమితి నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం పవిత్రమైనది

### - మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, సెప్టెంబర్ 1ప్రభాతవార్త:**



అన్నదానం చాలా పవిత్రమైనదని రాయచోటిని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి భక్తిభావాలు ఉండాలన్నారు. ప్రస్తుతం సమాజంలో నైతిక విలువలు లోపిస్తున్నాయని వాటిని సరిదిద్దుకోవడానికి దైవభక్తి అవసరమన్నారు. వినాయకునికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం అనంతరం వినాయక ఉత్సవ కమిటీ రాంప్రసాద్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జుబేర్ జగ్గా దేవా, చిన్న గజానందా భయపరెడ్డి, సాంబ, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.